

మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ బూత్ వద్ద తనిఖీ చేస్తున్న డాగ్ స్క్వాడ్ బృందం



ఎల్‌బీనగర్ పోలింగ్ కేంద్ర వద్ద పోలీసులకు సూచనలు చేస్తున్న రాచకొండ సీపీ తరుణ్‌జోషి



మాదన్నపేట్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు సహదేవ్‌యాదవ్



ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కుటుంబ సభ్యులు



గడ్డిఅన్నారం కోదండరాంనగర్‌లో ఓటర్లు లేక వెలవెలబోతున్న పోలింగ్ బూత్



చైతన్యపురి డివిజన్ రఘునాథ మోడల్ స్కూల్ పోలింగ్ బూత్‌లో బారులు తీరిన ఓటర్లు



కొత్తపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మాజీ కార్పొరేటర్ సాగర్‌రెడ్డి




సలీంనగర్‌లో బీఆర్ఎస్ మలక్‌పేట ఇన్‌చార్జి తీగల అజిత్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి



చైతన్యపురి ప్రభాత్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న దివ్యాంగులు

ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



పంజేషాహలో ఓటేసిన ఎమ్మెల్యే అహ్మద్ బలాల



హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్



తిరుమలహిల్స్‌లో కుటుంబ సభ్యులతో బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి..

- ఓటు హక్కు వినియోగించుకున్న నేతలు
- పలుచోట్ల ఓటర్లు లేక వెలవెలబోయిన కేంద్రాలు

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట్‌జోన్ పరిధిలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. మలక్‌పేట్‌లోని చాలా పోలింగ్‌బూత్‌ల్లో ఓటర్లు లేక కేంద్రాలు వెలవెలబోయాయి. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం వరకు కొంత పుంజుకుంది. పలువురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

- మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్‌కేపురం, సరూర్‌నగర్ తదితర ప్రాంతాల్లోని కొన్ని చోట్ల చెదురుముదురు ఘటనలు మినహా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదు. ఈసారి యువ ఓటర్లు భారీగా పోలింగ్‌లో పాల్గొన్నారు. మలక్‌పేట్, ఆర్‌కేపురం, సైదాబాద్, ఓల్డ్‌మలక్‌పేట్ తదితర ప్రాంతాల్లో ఓటు వేసేందుకు వచ్చిన కొందరి ఓట్లు లేకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.



ఓటు వేసిన తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కుటుంబ సభ్యులు



చైతన్యపురిలో వీల్‌చైర్‌లో ఓటువేసేందుకు వచ్చిన వృద్ధురాలు

ఓటు వేసిన నేతలు..

సైదాబాద్: సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్లకు చెందిన పార్టీల నాయకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆకుల రాజేశ్వర్ యాదవ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు.



సైదాబాద్‌లో ఓటు వేసిన బీజేపీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి

హయత్‌నగర్‌లో..

హయత్‌నగర్: హయత్‌నగర్‌లోని జడ్పీ పాఠశాలలోని పోలింగ్ బూత్ నెంబర్ 214లో మాజీ ఎంపీ, పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ తన స్నేహితులతో వచ్చి ఓటు వేశారు,

ఓటేసిన 98 ఏళ్ల వృద్ధురాలు..

హయత్‌నగర్‌కు చెందిన 98 ఏళ్ల వృద్ధురాలు రంగ నాగమణి హయత్‌నగర్‌లోని జడ్పీ పోలింగ్ స్టేషన్‌లోని 199 పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఎల్‌బీనగర్‌లో 46.26 శాతం ...

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో 46.26 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. కొన్ని బూత్‌ల్లో ఓటు వేసేందుకు బారులు తీరగా, మరికొన్ని బూతులు ఓటర్లు లేక వెలవెలబోయాయి. ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడి, ఎమ్మెల్సీలు యెగ్గె మల్లేశం, బొగ్గారపు దయానంద్, పీసీసీ ప్రచార కార్యదర్శి మధుయాష్కీగౌడ్, పలువురు కార్పొరేటర్లు హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తిప్పర్తి యాదయ్య కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు.



వనస్థలిపురం సచివాలయనగర్ సీనియర్ సిటిజన్స్ భవనంలో అంతంతమాత్రంగానే ఉన్న ఓటర్లు

పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీపీ..

నాగోలు: ఎల్‌బీనగర్ జోన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి పరిశీలించారు. రాచకొండ పరిధిలో 6 వేల మంది పోలీసు సిబ్బందితో పాటు 2500 మంది అదనపు కేంద్ర బలగాలు సంయుక్తంగా బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు. కమిషనర్‌తో పాటు ఎల్‌బీనగర్ ప్రవీణ్‌కుమార్, ఏసీపీలు కృష్ణయ్య, కాశిరెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు..

మలక్‌పేట: పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పంజేషాహలో, బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి తిరుమలా హిల్స్‌లో, మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి ఆరోరా కాలేజీలో, కాంగ్రెస్ మలక్‌పేట ఇన్‌చార్జి షేక్ అక్బర్ అభ్యదయనగర్‌లో, బీఆర్ఎస్ మలక్‌పేట ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ సునరితారెడ్డి స్వామి వివేకానంద స్కూల్లో, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ప్రొద్దుటూరి సంఘిరెడ్డి గడ్డిఅన్నారం, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంజరి వినోద్‌కుమార్ అక్బర్‌బాగ్‌లో ఓటు వేశారు.



కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ తిప్పర్తి యాదయ్య

కమ్యూనిటీ హాల్లో త్రిపుర గవర్నర్..

మలక్‌పేట: మలక్‌పేట నియోజకవర్గం సలీంనగర్ జీహెచ్‌ఎంసీ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోని బూత్ నంబర్ 204లో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి దంపతులు ఓటు వేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం రక్షించుకోవాలంటే మనం తప్పకుండా ఓటు వేయాలని

నిర్మానుష్యంగా నాగోలు బండ్లగూడ రేడియల్ రోడ్డు..

నాగోలు: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొంతమంది తమ సొంత గ్రామాలకు వెళ్లడంతో పలు ప్రాంతాలల్లో జన సంచారం లేక రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. కొత్తపేట, ఎల్‌బీనగర్, నాగోలు, బండ్లగూడ, సాగర్ రోడ్డు, ఇతర ప్రాంతాల రోడ్లు బోసి పోయి కనిపించాయి.

సరూర్‌నగర్ ఎస్‌ఐ దురుసు ప్రవర్తన

చైతన్యపురి: ఓటు వేసేందుకు కుటుంబ సభ్యులతో వచ్చిన ఓ వ్యక్తి సరూర్‌నగర్ ఎస్‌ఐ లక్ష్మయ్యపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం మేరకు.. డాక్టర్స్ కాలనీలో నివసించే రామకృష్ణ చౌదరి సోమవారం ఓటు వేసేందుకు వీఎం హోంలోని పోలింగ్ బూత్‌కు కారులో వచ్చాడు. అందులో 83 ఏళ్ల తన మామ, 79 ఏళ్ల అత్త ఉండడంతో కారులోనికి తీసుకెళ్తానని సిబ్బందిని కోరగా వారు పంపించారు. తన అత్త, మామ, కుటుంబ సభ్యులను పోలింగ్ బూత్‌లోకి పంపించి రామకృష్ణ కారులో ఉన్నాడు. అదే సమయంలో ఎస్‌ఐ లక్ష్మయ్య అక్కడడి వచ్చి కారు ఎందుకు తీసుకొచ్చావు అంటూ కారు తాళం చెవులు, సెల్‌ఫోన్ లాక్కున్నాడు. సిబ్బంది అనుమతిస్తేనే వచ్చామని చెప్పినప్పటికీ ఎస్‌ఐ తనపై దురుసుగా ప్రవర్తించడంతో డయల్ 100కు ఫిర్యాదు చేశానని, అయితే స్టేషన్ నుంచి వచ్చిన సిబ్బంది కూడా ఎస్‌ఐకి అనుకూలంగా మాట్లడడంతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లి తనపై దురుసుగా ప్రవర్తించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు. విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి తెలిపారు.

అందని ఓటరు స్లిప్పులు.. కొందరి ఓట్లు గల్లంతు

దిల్‌సుఖ్‌నగర్: గతంలో ఓట్లు వేసిన వారి ఓట్లు ఈ లోక్‌సభ ఎన్నికలల్లో గల్లంతు కావడంతో అధికారులపై ఓటర్లు, పార్టీల నాయకులు మండిపడ్డారు. ఎనన్నోసార్లు ఓటు వేసామని ఈసారి మా ఓట్లు ఎలా గల్లంతవుతా యని అధికారులను ప్రశ్నించారు. మలక్‌పేట్, మహేశ్వరం, యాకుత్‌పురా నియోజకవర్గాల్లోని ఓల్డ్‌మలక్‌పేట్, అక్బర్‌బాగ్, అజంపుర , ఎన్‌టీఆర్‌నగర్, యాదవనగర్, భగత్‌సింగ్‌నగర్, సింగరేణికాలనీ తదితర ప్రాంతాల్లోని కొందరి ఓట్లు గల్లంతయ్యాయి. దీంతో పాటు ఓటర్లకు పోలింగ్ చిట్టీలు అందకపోవడంతో వారు ఆందోళకు గురయ్యారు. ఎన్నికల అధికారులే ఫొటోలతో కూడిన ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేయాలని ఈసీ సూచించింది. కాగా నియోజకవర్గాల్లో సిబ్బంది కొరత ఉండడంతో ఓటర్ స్లిప్‌ల పంపిణీ 50 శాతం మించి పంపిణీ చేయలేకపోయారు. దీంతో ఓటర్లు గందరగోళానికి గురై పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ఆయా పార్టీల కౌంటర్ల వద్ద ఓటర్లు స్లిప్‌లు రాయించుకుని ఓటు వేసేందుకు వెళ్లారు. కొన్ని ప్రాంతాల్లో ఓటర్లకు సంబంధించిన సరైనా సమాచారం లేకపోవడంతో ఓటర్లు అధికారుల తీరుపై మండిపడ్డారు.



కాంగ్రెస్ నాయకుడు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి దంపతులు

ఉత్సాహంతో నూతన ఓటర్లు..



గంగదాసు తనుశ్రీ



బీ. రిషీక



అభిషిక్త



కత్తుల అమూల్య, అఖిల్‌బాబు



కొండోజు సృజన



హరిణి శ్రీరామదాసు



ఓటు హక్కు వినియోగించుకున్న వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు



మల్కాజిగిరి స్వతంత్ర అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్ ..



ఓటు వేయడాన్ని గర్వంగా చూపిస్తున్న స్థానికుడు



మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో బారులు తీరిన ఓటర్లు



జన సంచారం లేక నిర్మానుష్యంగా నాగోలు బండ్లగూడ రేడియల్ రోడ్డు



ఓటు వేసిన జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఆకుల రాజేశ్వర్‌యాదవ్

వైభవంగా అష్టలక్ష్మీ ఆలయ బ్రహ్మోత్సవాలు



లక్ష్మీనారాయణ స్వామి వారిని కాలనీలో ఊరేగింపు చేస్తున్న దృశ్యం

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్ వాసవీ కాలనీలోని అష్టలక్ష్మీ ఆలయ 28 వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య అభిషేకాలు చేశారు. అలాగే ఆలయంలో భగవద్రామానుజుల వారి జయంతి (చందనగోష్టి) నిర్వహించారు. యాగశాలలో ఇష్టిశాలలో పూర్ణహుతి, సాయమారాధన, హోమం, బలిహరణ, అనంతరం భక్తుల కోలాహలం మధ్య పెద్దరథోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యాప్రాప్తికి శ్రీ హయగ్రీవేష్టి నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ సురేశ్, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, కమిటీ సభ్యులు గంప జగన్, ఐతే అంజయ్య గుప్తా, గౌరిశెట్టి అరుణ్, చిలుక ఉపేందర్‌రెడ్డి, బొగ్గరపు రవీందర్, దాచేపల్లి శ్రీనివాస్, తమ్మన శ్రీధర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.